క్లుప్తంగా

నేడు 'గడప గడపకూ మన ప్రభుత్వం'

రాయదుర్గం రూరల్: మండలంలోని పల్లేపల్లిలో శనివారం ఉదయం 6 గంటలకు ప్రభుత్వ విప్ , ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి నేతృత్వంలో గడప గడపకు మన ప్రభుత్వం నిర్వహిస్తామని ఎంపీపీ విద్యావతి, ఎంపీడీఓ కొండయ్య శుక్రవారం తెలిపారు. అధికారులు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు హాజరు కావాలని వారు కోరారు.

భక్తిశ్రద్ధలతో సంతోషిమాత వ్రతం



వ్రతంలో పాల్గొన్న మహిళలు

రాయదుర్గంటౌన్: పట్టణంలోని లక్ష్మీబజార్‌లో వెలసిన లక్ష్మీనారాయణస్వామి ఆలయంలో శుక్రవారం మహిళలు సామూహికంగా సంతోషిమాత వ్రతాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అంతకుముందు స్వామికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేపట్టారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు గెల్లి రామరాజు, కార్యదర్శి రాజశేఖర్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు మధుసూదన్, గౌరవాధ్యక్షుడు బండి కిష్టప్ప, కోశాధికారి గెల్లి శ్రీనివాసులు, అర్చకులు రాఘవేంద్రస్వామి తదితరులు పాల్గొన్నారు.

ఏకగ్రీవంగా వార్డు మెంబర్ ఎన్నిక



సుంకమ్మ

ఉరవకొండ: మండలంలోని నెరిమెట్ల గ్రామంలో ఖాళీగా ఉన్న 7వ వార్డు సభ్యుల స్థానం ఏకగ్రీవమైంది. శుక్రవారం ఎంపీడీఓ అమృతరాజ్, ఈఓఆర్డీ చంద్రమౌళి ఆధ్వర్యంలో నామినేషన్ల పరిశీలించగా ఇందులో 7వ వార్డు సభ్యుడి స్థానానికి దాఖలైన బురుజుల రంగన్న నామినేషన్‌ను అధికారులు తిరస్కరించారు. దీంతో హరిజన తలారి సుంకమ్మ ఏకగ్రీవంగా ఎన్నికై ంది. ఈనెల 14న నామినేషన్ల ఉపసంహరణ అనంతరం ఎన్నికల అధికారులు వార్డు సభ్యురాలుగా సుంకమ్మను ఏకగ్రీవంగా ప్రకటించే అవకాశం ఉంది. సుంకమ్మ వైఎస్సార్‌సీపీ మద్దతురాలు కావడం విశేషం.

వార్డు మెంబర్‌గా శ్రీకాంత్ ఏకగ్రీవం



కంబదూరు: మండలంలోని గొల్లపల్లి పంచాయతీలోని 7వ వార్డుకు జరిగిన ఎన్నికకు సంబంధించి మండల పరిషత్ కార్యాలయంలో చేపట్టిన నామినేషన్ల పరిశీలన శుక్రవారం ముగిసింది. వైఎస్సార్‌సీపీ మద్దతుతో బరిలో నిలిచిన గొల్ల శ్రీకాంత్ ఒక్కరే నామినేషన్ దాఖలు చేశాడు. దీంతో ఆయన నామినేషన్‌ను పరిశీలించి ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి రఘురామరావు ప్రకటించారు.

తల్లీ బిడ్డల ఆరోగ్యానికి రక్ష



కిట్లను పంపిణీ చేస్తున్న మార్కెట్‌యార్డ్ చైర్మన్ భోజరాజ్‌నాయక్

డి హీరేహాళ్(రాయదుర్గం): తల్లీబిడ్డల ఆరోగ్య పరిరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని రాయదుర్గం మార్కెట్‌యార్డ్ చైర్మన్ భోజరాజ్‌నాయక్ అన్నారు. డి హీరేహాళ్ మండలంలోని సిద్ధాపురం తండా అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం గర్భిణులు, బాలింతలకు వైఎస్సార్ సంపూర్ణ పోషణ కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మంచి చేసే ప్రభుత్వానికి పేదలంతా మద్దతుగా నిలవాలన్నారు. ఐసీడీఎస్ అధికారులు, అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు. అలాగే మండలంలోని పలు గ్రామాల్లో సర్పంచులు, ఎంపీటీసీలు ఈ కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

పోలీసు స్టేషన్ ఎదుట హిజ్రాల ఆందోళన



హిజ్రాలకు సర్ది చెబుతున్న ఎస్‌ఐ

ఉరవకొండ: హిజ్రాల మధ్య డబ్బులు వసూలు చేసే విషయంలో ఇరువర్గాల మధ్య తీవ్ర వాగ్వావాదం చోటు చేసుకోని చివరకు ఒకరిపై ఒకరు ఘర్షణలకు దిగేలా దారితీసింది. వివరాల్లోకి వెళితే ఉరవకొండలో రెండు విభాగాలుగా హిజ్రాలు ప్రతి సోమవారం డబ్బులు వసూలు చేసేందుకు ఒప్పందం చేసుకున్నారు. అయితే గత కొంత కాలంగా ఇరువర్గాలు నిర్దేశించుకున్న ఏరియాల్లో మరో వర్గం వారు వచ్చి డబ్బులు వసూలు చేస్తుండటంతో వాగ్వాదానికి దిగారు. దీంతో ఇరువర్గాల వారు ఒకరిపై ఒకరు పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసుకున్నారు. అంజలి, శిరీష, అంకిత, చిట్టీలు తాము వసూలు చేసుకునే రూ.300 ఇవ్వాలని బెదిరిస్తున్నారని ఉష పోలీసులకు తెలిపింది. ఎస్‌ఐ ఇరువర్గాలను శాంతింప చేసి వారితో చర్చించి వివాదాన్ని సద్దుమణిగేలా చేశారు.

అతివలకు ఆలంబన!

- మూడు నియోజకవర్గాల్లో రూ.24.15 కోట్లు సున్నావడ్డీ జమ
- 18,125 డ్వాక్రా సంఘాలకు లబ్ధి
- హర్షం వ్యక్తం చేస్తున్న అక్కచెల్లెమ్మలు

సున్నా వడ్డీ జమ ఇలా..

నియోజకవర్గం	డ్వాక్రా సంఘాలు	జమైన సున్నావడ్డీ
రాయదుర్గం	6,434	రూ.8.59 కోట్లు
కళ్యాణదుర్గం	6,204	రూ.7.99 కోట్లు
ఉరవకొండ	5,487	రూ.7.57 కోట్లు



వజ్రకరూరు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రసంగాన్ని వింటున్న మహిళలు

రాయదుర్గం/టౌన్: అతివలు ఆర్థిక స్వావలంబన సాధించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తోంది. చిరు వ్యాపారం నుంచి పరిశ్రమలు నెలకొల్పి వివిధ రంగాల్లో రాణించేలా తీర్చిదిద్దుతోంది. ఇప్పటికే వైఎస్సార్ ఆసరా, వైఎస్సార్ చేయూత, జగనన్న మహిళా మార్టులు, ఆహా క్యాంటీన్లు, బ్యాంకు లింకేజీ రుణాలు, స్త్రీనిధి, లౌలీవుడ్ లాంటి పథకాలతో ఆదుకుంటున్న సీఎం జగన్ స్వయం సహాయక సంఘాల్లో రుణాలు పొంది క్రమం తప్పకుండా చెల్లించిన వారికి వడ్డీ రాయితీ అందించేలా కృషి చేస్తున్నారు. వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చాక ఇప్పటికే మూడు సార్లు వడ్డీ రాయితీ జమచేశారు. ప్రస్తుత నాలుగో ఏడాది కూడా శుక్రవారం బటన్ నొక్కడంతో మహిళల ఖాతాల్లో సున్నావడ్డీ జమ కాబడింది.

రూ.24.15 కోట్లు జమ

రాయదుర్గం, కళ్యాణదుర్గం, ఉరవకొండ నియోజకవర్గాల్లో 18,125 డ్వాక్రా సంఘాలకు నాలుగో విడుత వడ్డీ రాయితీ ద్వారా రూ.24.15 కోట్లు జమైంది. ఈ మొత్తాన్ని శుక్రవారం సీఎం జగన్ బటన్ నొక్కి డ్వాక్రా అక్క, చెల్లెమ్మల ఖాతాల్లోకి జమ చేశారు. ఈ శుభవార్తను విన్న మహిళలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. సీఎం జగన్‌కు రుణపడి ఉంటామంటూ అభినందనలు తెలియజేస్తున్నారు. గత ఏడాది ఏప్రిల్ నుంచి ఈ ఏడాది మార్చి 31 వరకు బ్యాంకుల నుంచి రుణాలు తీసుకుని సక్రమంగా చెల్లించిన గ్రూపులకు సున్నా వడ్డీ రాయితీ వర్తించింది.

మహిళలకు అండగా సీఎం జగన్

కూడేరు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి డ్వాక్రా మహిళలకు సున్నా వడ్డీని వర్తింప జేసి అండగా నిలుస్తున్నారని విజేత మండల సమాఖ్య అధ్యక్షురాలు గంగమ్మ అన్నారు. శుక్రవారం ఆమె వైకేపీ ఏపీఎం రాజశేఖర్‌తో కలిసి విలేకరులతో మాట్లాడారు. మండల వ్యాప్తంగా 927 మహిళా సంఘాలుండగా.. అందులో 920 సంఘాలకు రూ.1,36,70,000 సున్నా వడ్డీ మంజూరైందన్నారు. మహిళా సంఘ సభ్యులు ఈ సున్నా వడ్డీ మొత్తాన్ని ఆదాయ వనరులకు వినియోగించుకుని ఆర్థికంగా ఎదగాలని వారు సూచించారు.

1.51 కోట్ల లబ్ధి

వజ్రకరూరు: మండలంలోని 1,128 మహిళా సంఘాలకు నాలుగో విడుత సున్నా వడ్డీ రూ. 1.51 కోట్లు జమైనట్లు వైకేపీ ఏపీఎం గుణశ్యాం తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలోని స్త్రీశక్తి భవనంలో వైఎస్సార్ సున్నా వడ్డీ నిధుల విడుదల సందర్భంగా ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా లైవ్ టెలికాస్ట్ ద్వారా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి సందేశాన్ని మహిళా సంఘ సభ్యులు విన్నారు. కార్యక్రమంలో సీసీలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మహిళంతా ప్రభుత్వానికి రుణపడి ఉంటారు



టీడీపీ హయాంలో నిర్వీర్యమైన డ్వాక్రా సంఘాలను సీఎం జగన్ ఆదుకున్నారు. చంద్రబాబు మాటలు నమ్మి నట్టేట మునిగిన అక్కచెల్లెమ్మలకు రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలిచింది. మహిళల సంక్షేమం, భివృద్ధి కోసం కట్టుబడి పనిచేసే ప్రభుత్వానికి రుణపడి ఉంటాం. ఇలాంటి ప్రభుత్వం పదికాలాల పాటు ఉండాలి.

– వాల్మీకి పార్వతి, టీఎల్ఎఫ్ ప్రెసిడెంట్, రాయదుర్గం

విద్యుత్ సరఫరాలో నేడు అంతరాయం

వజ్రకరూరు: మండలంలోని అన్ని గ్రామాలకు శనివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకూ విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు ట్రాన్స్‌కో ఏ ఈ చంద్రశేఖర్ తెలిపారు.శుక్రవారం ఆయన మాట్లాడుతూ గుంతకల్లులోని 132–33 కేవీవిద్యుత్ సబ్‌స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా కరెంట్ సరఫరాను నిలిపివేస్తున్నామన్నారు. మండల ప్రజలు సహకరించాలన్నారు.

పంచాయతీ స్థలం ఆక్రమణ

వజ్రకరూరు: మండలంలోని జరుట్లరాంపురం కొట్టాల గ్రామంలో పంచాయతీ స్థలాన్ని మూడే వెంకటమ్మ, సక్కానాయక్ దంపతులు ఆక్రమించుకున్నారని, అధికారులు స్పందించి ఆ స్థలాన్ని కాపాడాలని గ్రామస్తులు సామునాయక్, రామక్రిష్ణనాయక్, రామాంజనేయులు,అర్జున్ తదితరులు తహసీల్దార్ అనిల్‌కుమార్‌కు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. పంచాయతీ స్థలం ఆక్రమించుకోవడం వల్ల సేవాలాల్ ఆలయ నిర్మాణ పనులకు ఇబ్బందులు వస్తాయన్నారు. స్పందించిన తహసీల్దార్ విచారణ చేపట్టాలని అధికారులకు సూచించారు.

వివాహిత ఆత్మహత్య

కుందుర్పి: మండలంలోని గురువేపల్లిలో వివాహిత బోయ అపర్ణ (27) కుటుంబ సమస్యలతో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకుంది. ఎస్‌ఐ కృష్ణమూర్తి వివరాల మేరకు... కళ్యాణదుర్గం మండలం పాలవాయికి చెందిన అపర్ణకు ఆరేళ్ల క్రితం శ్రీరాములతో వివాహమైంది. ఇటీవల అత్తమామలు అపర్ణతో తరచూ గొడవ పడేవారు. దీంతో జీవితంపై విరక్తి చెందిన అపర్ణ ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుంది. మృతురాలికి ఏడాది పాప ఉంది. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ కృష్ణమూర్తి పేర్కొన్నారు.

సీఎం జగన్‌తోనే ప్రజా సంక్షేమం



లబ్ధిదారులకు బుక్‌లెట్ అందజేస్తున్న ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి

రాయదుర్గం రూరల్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే ప్రజాసంక్షేమం సాధ్యమని ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి అన్నారు. మండలంలోని పల్లేపల్లిలో రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి గౌని ఉపేంద్ర రెడ్డి, మాజీ ఎంపీపీ నాగరాజరెడ్డి, జెడ్పీటీసీ మల్లికార్జున, జంగమ కార్పొరేషన్ డైరెక్టర్ పుష్పావతి , ఎంపీటీసీ రాజుతో కలసి ఆయన శుక్రవారం గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఆయన ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాల బుక్‌లెట్ అందజేశారు. విప్ మాట్లాడుతూ సంక్షేమం , అభివృద్ధి రెండుకళ్లుగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఆదర్శ పాలన సాగిస్తున్నారన్నారు. గత టీడీపీ పాలన అంతా అవినీతిమయమని ఆరోపించారు. వారి అక్రమాలు, లంచగొండితనం భరించలేని ప్రజలు గత ఎన్నికల్లో గట్టిగా బుద్ధి చెప్పారన్నారు. నియోజకవర్గంలో కాలవ శ్రీనివాసులు మేకప్ వేసుకుని పైకి కనబడినంత మంచి వాడు కాదని , అవినీతి అనకొండ అని ఘాటు విమర్శలు చేశారు. అలాంటి నికృష్టుడు నేడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌పైనా, నాపైనా నిందలు వేయడం గురువిందనీతి చందంగా ఉందన్నారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మాధవరెడ్డి, 74 ఉడేగోళం సహకారసంఘం అధ్యక్షుడు భీమన్న, కో ఆప్షన్ సభ్యుడు దిలావర్ బాషా, కణేకల్లు మాజీ ఎంపీపీ ఆలేరు రాజగోపాల్ రెడ్డి, సీనియర్ నాయకులు గౌని శంకర్ రెడ్డి, రేకులకుంట శివారెడ్డి, రైతు సంఘం తాలూకా అధ్యక్షుడు బోర్ వెల్ నాగిరెడ్డి, సత్యనారాయణ రెడ్డి, భాస్కర్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ బాబులు, సచివాలయాల మండల కన్వీనర్ మురహరి, ఎంపీటీసీ అరుణ్ కుమార్, చదం తిప్పేస్వామి, మల్లాపురం చంద్ర, మెచ్చిరి చంద్రశేఖర్ రెడ్డి, ఉలుగప్ప, గోవిందప్ప, బీఎన్ హళ్లి అయ్యప్ప, పాటిల్ రఘు, ఎంపీడీఓ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో స్వచ్ఛమైన పాలన

గుమ్మఘట్ట: రాష్ట్ర ప్రజలకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి స్వచ్ఛమైన పాలన అందిస్తున్నారని ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి అన్నారు. మండలంలోని భూతయ్యదొడ్డి, చెరువుదొడ్డి గ్రామాల్లో శుక్రవారం గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని కె.పి.దొడ్డి సర్పంచ్ రమేష్, జెడ్పీటీసీ సభ్యుడు పీఎస్ మహేష్, వైస్ ఎంపీపీ జయమ్మ, జిల్లా గ్రీవెన్ సెల్ అధ్యక్షుడు గౌని కాంతారెడ్డితో కలసి విప్ నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి సంక్షేమ పథకాల బుక్‌లెట్ అందజేశారు. విప్ మాట్లాడుతూ సీఎం జగన్‌తోనే అన్ని వర్గాల సంక్షేమం సాధ్యమన్నారు. 14 సంవత్సరాలు సీఎంగా పనిచేశానని చెబుతున్న చంద్రబాబు ప్రజలకు ఒరగొపెట్టిందేమీలేదని మండిపడ్డారు. నాలుగు సంవత్సరాల కాలంలో కనిపించని కాలవ ఎన్నికలు దగ్గరపడే కొద్ది వచ్చి ప్రజల మధ్య చిచ్చులేపుతున్నాడని ఆగ్రహం వ్యక్తంచేశారు కార్యక్రమంలో బేలోడు సర్పంచ్ ఉమేష్, వైస్ ఎంపీపీ జయమ్మ, కాంట్రాక్టర్ కొత్తపల్లి సత్యనారాయణరెడ్డి, అగ్రి అడ్వైజరీ బోర్డ్ చైర్మన్ రాజశేఖర్‌రెడ్డి, చెరువుదొడ్డి రామాంజనేయులు, సంజీవప్ప, చెరువుదొడ్డి రామన్న, రామాంజి, పాతయ్య, శీన, ఈశ్వర్, కప్పల పాలయ్య, రంగప్ప, లక్ష్మన్న, గొడ్లయ్య, తిప్పమ్మ, పాలనాయక, సిద్ధప్ప, గలగల బాషా, అడిగుప్ప రాజేష్, చంద్ర, కేఎం రాజు తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారమే లక్ష్యం



మాట్లాడుతున్న ఎంపీపీ చంద్రశేఖర్ రెడ్డి

బ్రహ్మసముద్రం: సమస్యల పరిష్కారమే లక్ష్యంగా అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంగా పని చేయాలని ఎంపీపీ కంభం చంద్రశేఖర్‌రెడ్డి సూచించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ అధ్యక్షతన శుక్రవారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిథులుగా తహసీల్దార్ బాలకిషన్, ఎంపీడీఓ దాసానాయక్ , ఈఓఆర్డీ వెంకటనాయుడు, వైస్ ఎంపీపీలు వెంకటేశ్ నాయక్ , సునందమ్మ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయా శాఖల అధికారులు మండలంలో చేపట్టిన అభివృద్ధి పనులను సభదృష్టికి తీసుకువచ్చారు. ఆర్ అండ్ బీ అధికారి మాట్లాడుతూ కళ్యాణదుర్గం – బ్రహ్మసముద్రం రహదారి మరమ్మతులకు అనుమతులు వచ్చాయని, త్వరలోనే పనులు చేపడతామన్నారు. హౌసింగ్ ఏఈ చైతన్య మాట్లాడుతూ మండలంలో ప్రస్తుతం భైరవానితిప్ప, మామడూరు, గొంచిరెడ్డిపల్లి గ్రామాల్లోని జగనన్న లేఅవుట్లలో ఇళ్ల నిర్మాణాలు వేగవంతంగా జరుగుతున్నాయన , మరో రెండు గ్రామాల్లో ఇళ్ల నిర్మాణాలు ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామన్నారు. గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా గుర్తించిన సమస్యల పరిష్కారానికి నిధులు మంజూరయ్యాయని, ప్రజాప్రతినిధులు దృష్టిసారించి వేగవంతంగా పనులు పూర్తిచేయాలని ఎంపీపీ సూచించారు. కార్యక్రమంలో విద్యుత్ ఏఈ బాలచంద్ర, డాక్టర్ రాజేష్‌కుమార్, పశువైద్యాధికారి సూర్యనారాయణ రెడ్డి, ఎంఈఓ క్రిష్ణానాయక్, ఏఓ సరిత, ఎంపీటీసీలు, సువర్ణమ్మ, మారుతమ్మ , నాగలక్ష్మి, వరలక్ష్మి, బూసప్ప, తిప్పేస్వామి , నరసింహులు , సర్పంచులు అంజినమ్మ, తలారి గోవిందప్ప, శెట్టిగారి మంజునాథ్ పాల్గొన్నారు.

'ప్రత్యేక సహాయ నిధి విడుదల చేయాలి'

రాయదుర్గంటౌన్: పంటల సాగు తగ్గుతున్న నేపథ్యంలో జిల్లా రైతులకు ప్రత్యేక సహాయ నిధి విడుదల చేసేందుకు ప్రభుత్వం కృషి చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి రాంభూపాల్ డిమాండ్ చేశారు.శుక్రవారం స్థానిక ఏపీఎన్జీఓ భవనంలో ఆయన సీపీఎం నాయకులు నాగరాజు, మల్లికార్జునతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. హెచ్చెల్సీ ఆధునీకరణను యుద్ధప్రతిపాదికన చేపట్టాలన్నారు. ఉపాధి హామీ పథకం కింద కూలీలకు పెండింగ్ బిల్లులు సకాలంలో విడుదల చేసి ఆదుకోవాలని ఆయన కోరారు.

ఎలాంటి విచారణకైనా సిద్ధం

ఉరవకొండ: పంచాయతీకు సంబందించిన నిధులను సొంత ఖాతాలకు మళ్లించుకున్నానని వస్తున్న ఆరోపణల్లో వాస్తవం లేదని, దీనిపై ఎలాంటి విచారణకైనా సిద్ధమని సర్పంచ్ మీనుగ లలితమ్మ స్పష్టం చేశారు. శుక్రవారం స్థానిక పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో ఆమె మాట్లాడారు. దళిత సర్పంచ్ అయిన తనపై అసత్య ఆరోపణలు చేసిన అంబేద్కర్ ఫోరం సభ్యుడు గంగాధర్‌పై పరువునష్టం దావా వేస్తానన్నారు.

24 మందిపై కేసులు నమోదు

వజ్రకరూరు: మండల కేంద్రంలోని 1వ వార్డులో గురువారం రాత్రి ఇరువర్గాల మధ్య చోటుచేసుకున్న ఘర్షణలో 11 మంది తీవ్రంగా గాయపడిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఇరువర్గాలకు సంబంధించిన 24 మందిపై కేసులు నమోదు చేసినట్లు ఉరవకొండ సీఐ బి.శేఖర్ వెల్లడించారు. శుక్రవారం ఆయన ఘటనాస్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఘర్షణకు గల కారణాలపై ఆరాతీశారు. అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఆ ప్రాంతంలో పోలీస్ పికెట్ ఏర్పాటు చేయించారు. వజ్రకరూరు, ఉరవకొండ, పాల్తూరు ఎస్‌ఐలు రాజశేఖర్, వెంకటస్వామి, సురేష్‌బాబు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

'దళితులకు రక్షణ కల్పించాలి'

కళ్యాణదుర్గం: రాష్ట్రంలో దళితులపై జరుగుతున్న దాడులను అరికట్టి రక్షణ కల్పించాలని ఎమ్మార్పీఎస్ నాయకులు డిమాండ్ చేశారు. స్థానిక ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలో శుక్రవారం రాయలసీమ జిల్లాల అధికార ప్రతినిధి అక్కులప్ప, తాలూకా అధ్యక్షుడు లక్ష్మణమూర్తి విలేకరులతో మాట్లాడారు. నియోజకవర్గవ్యాప్తంగా ఉన్న దళిత కాలనీలకు శ్మశాన వాటికలను ఏర్పాటు చేయాలన్నారు. 8వ విడత భూ పంపిణీలో దళితులకు భూములను కేటాయించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు టైగర్ వన్నూరు స్వామి, జిల్లా ప్రధాన కార్యదర్శి కొంకుట్ల రవి, నాయకులు తిమ్మరాజ్, గౌరయ్య, శీన, వెంకటేశులు తదితరులు పాల్గొన్నారు.

హైమాస్ లైట్ల ఏర్పాటు

ఉరవకొండ: స్థానిక 4వ వార్డు లాల్‌స్వామి పీర్ల చావడి వద్ద పంచాయతీ ఆధ్వర్యంలో శుక్రవారం హైమాస్ లైట్లు ఏర్పాటు చేశారు. సర్పంచ్ లలితమ్మ మాట్లాడుతూ 80 శాతం వాటర్‌షెడ్ నిధులు, 20 శాతం పంచాయతీ నిధులతో స్థానిక ఈద్గా ఖబరస్తాన్ రహదారి వద్ద జామాలుద్దీన్ ఖాద్రీ దర్గా ఎదుట హైమాస్ లైట్‌తో పాటు లాల్‌స్వామి పీర్లచావిడి వద్ద 40 అడుగుల ఎత్తులో 72 ఓల్ట్స్ లైటు ఏర్పాటు చేశామన్నారు. కార్యక్రమంలో పంచాయతీ రాజ్ విభాగం జిల్లా అధ్యక్షుడు బసవరాజు, వార్డు సభ్యురాలు పద్మావతి, ఆటోశీనా, మాల బలరాం, చిన్న తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తిపై హత్యాయత్నం

బొమ్మనహాళ్: ఉప్పరహాళ్‌లో శుక్రవారం రాత్రి ఓ వ్యక్తిపై హత్యాయత్నం జరిగిన సంఘటన చోటు చేసుకుంది. గ్రామస్తుల వివరాల మేరకు.. గ్రామానికి చెందిన వన్నూరుస్వామి (40)పై అదే గ్రామానికి చెందిన నాగరాజు కొడవలితో దాడి చేశాడు. దాడిలో వన్నూరుస్వామికి కుడి చేయి భాగం తెగింది. అలాగే శరీరంపై మరి కొన్ని చోట్ల గాయాలయ్యాయి. అతడిని ప్రైవేట్ వాహనంలో బళ్లారి విమ్స్‌కు తరలించారు. ఎస్‌ఐ శివ, పోలీసులు గ్రామంలో బందోబస్తు ఏర్పాటు చేశారు. భూ తగాదాల విషయంలోనే ఈ హత్యాయత్నం జరిగినట్లు పోలీసులు భావిస్తున్నారు.

ఓటరు జాబితా వెరిఫికేషన్



మాట్లాడుతున్న స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శంకరయ్య

వజ్రకరూరు: మండలంలోని కొనకొండ్ల, గూళ్యపాళ్యం, వజ్రకరూరులో చేపట్టిన ఓటరు జాబితా వెరిఫికేషన్‌ను శుక్రవారం స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ (ఎలక్టరోల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్) జి.శంకరయ్య ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయంలో అధికారులతో సమావేశం నిర్వహించి మండలంలో ఓటరు జాబితా వెరిఫికేషన్, స్పెషల్ కాంపెయిన్‌పై ఆరాతీశారు. ఆయన ఈనెల 21తో ఓటరు జాబితా వెరిఫికేషన్ కార్యక్రమం ముగుస్తుందన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ అనిల్‌కుమార్, డిప్యూటీ తహసీల్దార్ కేశవరెడ్డి, ఎన్నికల డిప్యూటీ తహసీల్దార్ మునీంద్ర, వీఆర్వోలు, బీఎల్ఓలు,బీఎల్ఏలు పాల్గొన్నారు.

పారదర్శకంగా ఓటరు జాబితా సవరణ

కూడేరు: ఓటరు జాబితా సవరణను పొరపాట్లు లేకుండా పారదర్శకంగా చేపట్టాలని తహసీల్దార్ శేషారెడ్డి బీఎల్ఓలకు సూచించారు. మండలంలోని ముద్దలాపురం. జల్లిపల్లి, ఉదిరిపికొండ గ్రామాల్లో జరుగుతున్న ఓటరు జాబితా సవరణను శుక్రవారం తహసీల్దార్ తనిఖీ చేశారు. అనంతరం ఆయన పోలింగ్ కేంద్రాల్లో మౌలిక వసతులను పరిశీలించారు.

పారదర్శకంగా 'భూ సర్వే'

కుందుర్పి/వజ్రకరూరు/బ్రహ్మసముద్రం: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న శాశ్వత భూ సర్వే పారదర్శకంగా చేపట్టాలని తహసీల్దార్ విజయకుమారి, సర్వే డిప్యూటీ తహసీల్దార్ కుళ్లాయప్ప సూచించారు. శుక్రవారం కుందుర్పి మండలంలోని నిజవళ్లిలో జగనన్న శాశ్వత భూసర్వేపై సర్వేయర్లు, వీఆర్ఓలు, సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. సర్వే వల్ల రైతులకు ఎలాంటి భూసమస్యలు తలెత్తకుండా శాశ్వత భూహక్కు కల్పించేందుకు ప్రభుత్వం పథకాన్ని తీసుకొచ్చిందన్నారు. ఇప్పటికే ఎస్.మల్లాపురం రెవెన్యూ గ్రామంలో భూ సర్వే పూర్తయిందని, రెండో విడత కింద బెస్తరపల్లి, నిజవళ్లి రెవెన్యూ గ్రామాల్లో సర్వే నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో వీఆర్ఓ సంజీవరెడ్డి,సర్పంచ్ ప్రభాకర్ వైఎస్సార్‌సీపీ నాయకులు బాబు,గోపాల్ రైతులు పాల్గొన్నారు. అలాగే వజ్రకరూరు మండలంలోని రాగులపాడు గ్రా మంలో వైఎస్ఆర్,జగనన్న శాశ్వత భూహక్కు–భూరక్షపథకంపై గ్రామసభ ఏర్పాటు చేశారు. శనివారం నుంచి రాగులపాడు గ్రామంలో రీ సర్వే ప్రారంభిస్తామన్నారు. కార్యక్రమంలో రీ సర్వే డిప్యూటీ తహసీల్దార్ కేశవరెడ్డి, సర్పంచు శ్రీనివాస్‌రెడ్డి, మండల సర్వేయర్ మంజుల, గ్రామ కార్యదర్శి అంజి, వీఆర్వో శ్రీధర్, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు. బ్రహ్మసముద్రం మండలంలోని పిల్లలపల్లి గ్రామంలో జగనన్న శాశ్వత భూహక్కు – భూ రక్ష పథకం గురించి రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. తహసీల్దార్ బాలకిషన్, ఎంపీపీ చంద్రశేఖర్‌రెడ్డి, ఎంపీడీఓ దాసానాయక్ , ఆర్ ఐ నాగిరెడ్డి, వైస్ ఎంపీపీ వెంకటేశ్‌నాయక్ , సర్పంచ్ గోవిందప్ప, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

రాష్ట్ర మహాసభల పోస్టర్ల విడుదల

ఉరవకొండ: విజయవాడలోని ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో ఈ నెల 21, 22 తేదీల్లో ఏపీ ఎన్జీఓ 21వ రాష్ట్ర మహాసభలు జరగనున్నాయని, నియోజకవర్గ వ్యాప్తంగా ఉద్యోగ, ఉపాధ్యాయులు తరలిరావాలని ఏపీ ఎన్జీఓ అధ్యక్షుడు సి.శ్రీరాములు పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక సబ్ ట్రెజరీ కార్యాలయ ఆవరణలో రాష్ట్ర మహాసభల పోస్టర్లను ఉరవకొండ ఎస్టీఓ నాగేంద్రయ్య చేతుల మిదుగా ఆవిష్కరించారు. సి. శ్రీరాములు మాట్లాడుతూ ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేస్తూ నిర్ణయం ప్రకటించడం హర్షణీయమన్నారు. ఉద్యోగుల సమస్యల పట్ల ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సానుకులంగా ఉన్నారన్నారు. ఎన్జీఓల పెండింగ్ సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామన్నారు. మహాసభకు సీఎం జగన్‌తో పాటు మంత్రులు, సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి హాజరవుతారన్నారు. కార్యక్రమంలో ఎన్జీఓ సంఘం కార్యదర్శి జగన్నాథ్, కోశాధికారి శివయ్య, ఉపాధ్యక్షులు నాగభూషణం, నిమ్మల వెంకటేష్, మోతీలాల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

మహనీయుల అడుగుజాడల్లో నడుద్దాం



నా భూమి - నాదేశం శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న దృశ్యం

కళ్యాణదుర్గం: మహనీయుల అడుగుజాడల్లో నడుద్దామని ఎంపీడీఓ సాలమాన్ అన్నారు. ఆజాదీకా అమృత్ మహోత్సవ్‌లో భాగంగా నా భూమి– నా దేశం అను నినాదంతో భూమికి వందనం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం పలు కార్యక్రమాలు చేపట్టారు. కళ్యాణదుర్గం మండలంలోని బోరంపల్లి, మల్లికార్జునపల్లి, కోడిపల్లి గ్రామాల్లో కార్యక్రమాలు జరిగాయి. ఈ సందర్భంగా స్థానిక సర్పంచులు, నాయకులతో కలిసి ఆయన నా భూమి– నా దేశం శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ప్రభుత్వ పాఠశాలల్లో నేలతల్లికి నమస్కారం, వీరులకు వందనం వంటి కార్యక్రమాలలో జాతీయ జెండాలకు జెండా వందనం చేశారు. అనంతరం విద్యార్థులు, సచివాలయ ఉద్యోగస్తులతో కలిసి ప్రతిజ్ఞ చేశారు. దేశం కోసం పాటుపడిన అమర వీరులను స్మరించుకుంటూ మొక్కలను నాటారు. కార్యక్రమాలలో జేసీఎస్ కన్వీనర్ ఆంజినేయులు, ఆయా గ్రామాల సర్పంచులు శోభారాణి, చిత్తప్ప, ఎంపీటీసీ హనుమంత రెడ్డి, నాయకులు సోమశేఖర్‌రెడ్డి, కృష్టారెడ్డి, చిత్తయ్య, తిప్పేస్వామి, దొణస్వామి, సురేష, బూదెప్ప, వన్నూరుస్వామి, వన్నప్ప, లక్ష్మన్నలతో పాటు పాఠశాల ఉపాధ్యాయులు, సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు పలువురు పాల్గొన్నారు.

రాయదుర్గంటౌన్: పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నాభూమి–నాదేశం కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ప్రధానచార్యుడు కె.వీరేష్ అధ్యక్షతన పదవీ విరమణ చేసిన సైనికులు సుబ్బారెడ్డి, రేవణ్ణను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

గుమ్మఘట్ట: మండలంలోని రంగచేడు, నేత్రపల్లి, బేలోడు గ్రామాల్లో నా భూమి నా దేశం కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. అనంతరం ఉపాధి హామి సిబ్బంది పాల్గొని మొక్కలు నాటారు.

బొమ్మనహాళ్: ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించుకోవాలని ఎంఈఓ మల్లికార్జున అన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన బొమ్మనహాళ్, ఏలంజి, కొలగానహళ్లి గ్రామాల్లోని జిల్లా పరిషత్ హైస్కూల్, గ్రామ సచివాలయాల వద్ద ఆజాది కా అమృత్ మహోత్సవ్‌లో భాగంగా నాభూమి–నాదేశం కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ కొత్తూరు తిమ్మప్ప, సర్పంచ్ వన్నమ్మ, ఉపాధి హామి సిబ్బంది పాల్గొన్నారు.

వజ్రకరూరు: ప్రతి ఒక్కరూ దేశభక్తిని చాటుకోవాలని ఎంపీపీ రమావత్‌దేవి, సర్పంచు శివాజీనాయక్ సూచించారు. శుక్రవారం మండలంలోని వెంకటాంపల్లి పెద్ద తండా(రూపానాయక్‌తాండా) గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల ఆవరణంలో ఆజాదీకా అమృత్ మహోత్సవం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.